TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 63 | గురువారం 02 జులై 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## విజయ్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర.. ముగ్గురి అరెస్ట్..

తమిళనాడులో అధికారంలో ఉన్న టీవీకే ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. 15 మంది టీవీకే ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి, ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలతో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. టీవీకే ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ పాత్రపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

2



## పాటల హక్కుల వివాదం.. ఇళయరాజాకు ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ

ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజాకు 134 సినిమాల పాటల యాజమాన్య హక్కులకు సంబంధించిన కాపీరైట్ వివాదంలో ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో గతంలో జారీ చేసిన మధ్యంతర నిషేధాజ్ఞను ఎత్తివేయాలని ఇళయరాజా దాఖలు చేసిన అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది.

2



2

## వెనెజువెలాలో భారత వైద్యుల సేవల్ని కొనియాడిన ప్రధాని మోదీ

ఢిల్లీ,

భూకంపంతో అతలాకుతలమైన వెనెజువెలాలో మానవతా దృక్పథంతో భారత్ చేపట్టిన 'ఆపరేషన్ అమిస్టాడ్' లో అహర్నిశలు శ్రమిస్తున్న భారతీయ వైద్య బృందాలు, సైనిక వైద్యులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఇవాళ ప్రధాని 'ఎ' వేదికగా వైద్యులకు అభినందనలు తెలిపారు. సమాజం ఎదుర్కొనే ఎలాంటి సవాలునైనా అధిగమించడంలో వైద్య నిపుణులు ఎల్లప్పుడూ ముందుంటారనే దానికి వెనెజువెలాలో మన వైద్యులు చేస్తున్న సేవలే నిదర్శనమని ప్రధాని కొనియాడారు. నేడు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా దేశంలో వైద్య సేవల అభివృద్ధికి తీసుకుంటోన్న చర్యల్ని ఈ సందర్భంగా ప్రధాని వివరించారు.

# రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ..




- 1.06 కోట్ల కుటుంబాలకు లబ్ధి!
- పౌరసరఫరాల శాఖ పకడ్బందీ ఏర్పాట్లతో పంపిణీ
- మొత్తం 3.41 కోట్ల మంది లబ్ధిదారులకు ప్రయోజనం
- ముందుగానే చౌకధరల దుకాణాలకు 2.15 లక్షల టన్నుల బఫర్ స్టాక్
- నేరుగా తమకు కేటాయించిన బియ్యాన్ని పొందే అవకాశం
- గోదాముల సమస్యల పరిష్కారం -కేంద్రం సూచనలు

వివరాలు 2లో..

పౌరసరఫరాల శాఖ పకడ్బందీ ఏర్పాట్లతో ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతోంది. ఈ విడతలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 1.06 కోట్ల అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయనున్నారు. దీని ద్వారా మొత్తం 3.41 కోట్ల మంది లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనం చేకూరనుంది. జులై కోటా పంపిణీ నిమిత్తం పౌరసరఫరాల శాఖ సుమారు 2.15 లక్షల టన్నుల బియ్యాన్ని ఇప్పటికే సిద్ధం చేసి, జిల్లాల వారీగా సరఫరాను పూర్తి చేసింది.



## 'మీ పదవి మరికొన్ని నెలలు మాత్రమే'..



### సీఎం రేవంత్‌పై బీజేపీ నేత ఘాటు వ్యాఖ్యలు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను రేవంత్ ఎగతాళి చేయడంపై ఆ పార్టీ జాతీయ ప్రతినిధి ప్రేమ్ శుక్లా మండిపడ్డారు. 'మీ రోజులు దగ్గరపడ్డాయి' అంటూ హెచ్చరించారు. పశ్చిమ బెంగాల్‌తో తెలంగాణను పోల్చడంపై తెలంగాణ సీఎంకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

2

## బండి భగీరథ్ పోక్సో కేసు.. బాధితురాలికి హైకోర్టు నోటీసులు

2



పోక్సో కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న బండి భగీరథ్ దాఖలు చేసిన రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. తనపై నమోదు చేసిన కేసు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, ఎలాంటి తప్పు చేయలేదని, పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తున్నానని భగీరథ్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో బెయిల్ మంజూరు చేయాలని న్యాయస్థానాన్ని కోరారు. అయితే బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే ముందు బాధితురాలి వాదన కూడా వినాల్సి ఉందని హైకోర్టు పేర్కొంది.

## అయోధ్య విరాళాల దుర్వినియోగం.. ఉద్యోగాల కోసం లంచం తీసుకున్నారా..

2



## ఓర్వలేక బీజేపీ నేతలు మూర్ఖపు విమర్శలు చేస్తున్నారు

2



# విజయ్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర.. ముగ్గురి అరెస్ట్..

ఇంటర్‌నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

తమిళనాడులో అధికారంలో ఉన్న టీవీకే ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. 15 మంది టీవీకే ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి, ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలతో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. టీవీకే ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ పాత్రపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తమిళనాడు ఇంటెలిజెన్స్ అధికారులు ఈ కుట్రపై దర్యాప్తు చేపట్టారు.

**ఎమ్మెల్యే ఫిర్యాదుతో కుట్ర వెలుగులోకి..**

టీవీకే పార్టీ ఎమ్మెల్యే ఎన్ ఇళయరాజా కొద్దిరోజుల క్రితం చెన్నై పోలీసులను ఆశ్రయించారు. చెన్నైకి చెందిన ఐపీడీఎస్ కన్సల్టెన్సీ ఫామ్ ఉద్యోగిపై ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులో.. 'తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టమని ఐపీడీఎస్ కన్సల్టెన్సీ ఫామ్‌కు చెందిన వ్యక్తి నాతో చెప్పాడు. అలా చేస్తే 35 కోట్ల రూపాయలు ఇస్తానన్నాడు. ఈ ఆఫర్ గురించి ఎవరితోనూ మాట్లాడవద్దని చెప్పాడు' అని పేర్కొన్నాడు. ఎమ్మెల్యే ఫిర్యాదుతో పోలీసులు ఐపీడీఎస్ కన్సల్టెన్సీ ఫామ్ ఉద్యోగిని అరెస్ట్ చేశారు.అతడు మాజీ మంత్రి సెంథిల్ బాలాజీకి అత్యంత సన్నిహితుడని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే మాజీ మంత్రి పాత్రపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక, ఈ వ్యవహారంపై తమిళనాడు మంత్రి సీటీ నిర్మల్ కుమార్ స్పందించారు. సెంథిల్ బాలాజీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. నిర్మల్ కుమార్ మాట్లాడుతూ.. 'సెంథిల్ బాలాజీతో సన్నిహిత సంబంధాలు ఉన్న వ్యక్తులు ఈ వ్యవహారంలో నేరుగా పాలుపంచుకున్నారు. వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. కుట్రలో భాగం అయిన ప్రతి ఒక్కరినీ అరెస్ట్ చేయాలి. ఇలాంటి దుర్మార్గపు చర్యలకు ముగింపు పలకాలి' అని అన్నారు.

# పాటల హక్కుల వివాదం.. ఇళయరాజాకు ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజాకు 134 సినిమాల పాటల యాజమాన్య హక్కులకు సంబంధించిన కాపీరైట్ వివాదంలో ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో గతంలో జారీ చేసిన మధ్యంతర నిషేధాజ్ఞను ఎత్తివేయాలని ఇళయరాజా దాఖలు చేసిన అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. దీంతో ప్రస్తుతం అమల్లో ఉన్న మధ్యంతర ఉత్తర్వులు యథాతథంగా కొనసాగనున్నాయి. ఈ వివాదంలో ప్రముఖ సంగీత సంస్థ సారేగామా (ఝుతీవస్త్రుఘుఝ) 134 చిత్రాల్లోని పాటలపై తమకే కాపీరైట్ హక్కులు ఉన్నాయని కోర్టుకు తెలిపింది. మరోవైపు, తాను స్వరపరిచిన పాటలపై తనకూ హక్కులు ఉన్నాయని ఇళయరాజా వాదిస్తున్నారు. ఈ అంశంపై ఇరు పక్షాల మధ్య న్యాయపోరాటం కొనసాగుతోంది.మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేయాలన్న ఇళయరాజా అభ్యర్థనను పరిశీలించిన ఢిల్లీ హైకోర్టు, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వాటిని ఎత్తివేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఈ కాపీరైట్ వివాదంపై తుది విచారణ పూర్తై.. తుది తీర్పు వెలువడే వరకూ ప్రస్తుతం అమల్లో ఉన్న మధ్యంతర ఉత్తర్వులు కొనసాగుతాయని ఢిల్లీ హైకోర్టు వెల్లడించింది. ఈ కేసు తుది తీర్పు సంగీత పరిశ్రమలో కాపీరైట్ హక్కుల విషయంలో కీలక ప్రభావం చూపే అవకాశం ఉందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

# 'మీ పదవి మరికొన్ని నెలలు మాత్రమే'..

## సీఎం రేవంత్‌పై బీజేపీ నేత ఘాటు వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌ను రేవంత్ ఎగతాళి చేయడంపై ఆ పార్టీ జాతీయ ప్రతినిధి ప్రేమ్ శుక్లా మండిపడ్డారు. 'మీ రోజులు దగ్గరపడ్డాయి' అంటూ హెచ్చరించారు. పశ్చిమ బెంగాల్‌తో తెలంగాణను పోల్చడంపై తెలంగాణ సీఎంకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ నేతల అహంకారం, చంచల రాజకీయం త్వరలోనే కుప్పకూలుతుందని.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాజయం తప్పదని వార్నింగ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి అహంకారానికి త్వరలోనే తెరపడనుందన్నారు. గతంలో బీఆర్ఎస్‌కు పట్టిన గతే ఇప్పుడు కాంగ్రెస్‌కు పడుతుందని ప్రేమ్ శుక్లా హెచ్చరించారు. 'రేవంత్ రెడ్డి.. కళ్లు తెరిచి చూడండి.. 22 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బీజేపీ. 2028 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయం. రేవంత్ రెడ్డి పదవి మరికొన్ని నెలలు మాత్రమే.. మీ రోజులు దగ్గరపడ్డాయి' అంటూ బీజేపీ నేత ప్రేమ్ శుక్లా ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# అయోధ్య విరాళాల దుర్వినియోగం.. ఉద్యోగాల కోసం లంచం తీసుకున్నారా..

అయోధ్యలోని రామ మందిర విరాళాల దుర్వినియోగంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈ అంశంపై ప్రస్తుతం సమగ్ర విచారణ జరుగుతోంది. ఈ కేసులో మాజీ ట్రస్టీ అనిల్ మిశ్రా పాత్రపై ప్రత్యేక దర్యాప్తు బృందం (రా×ు) దృష్టి సారించింది. ఇప్పటికే అరెస్టైన నిందితులను విచారించగా అనిల్ మిశ్రా పేరు పలుమార్లు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. గత వారం ఆయన ట్రస్టీ పదవికి రాజీనామా చేశారు దర్యాప్తులో వెలుగుచూసిన వివరాల ప్రకారం.. రామ మందిరంలో పనిచేస్తున్న కనీసం 125 మంది ఉద్యోగులు అనిల్ మిశ్రా (ూఅఅశ్రీ వీఅంష్త్రతీఖు) సిఫార్సుతోనే నియమితులయ్యారని అధికారులు అనుమానిస్తున్నారు. ఉద్యోగాల కోసం అనిల్ మిశ్రా లంచాలు కూడా తీసుకున్నారనే ఆరోపణలపై సిట్ విచారణ కొనసాగిస్తోంది. అంతేకాకుండా, ట్రస్టీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన ఆస్తులు ఎంత మేర పెరిగాయనే అంశాన్ని కూడా అధికారులు పరిశీలిస్తున్నారు.ఈ కేసులో అరెస్టైన ఎనిమిది మంది నిందితుల్లో అనుకల్ప్ మిశ్రా, లవ్ కుశ్ మిశ్రా ఉన్నారు. నిధులు కాజేయడంలో వీరి పాత్ర కూడా కీలకమైనదని, వీరిద్దరూ అనిల్ మిశ్రా బంధువులని అధికారులు భావిస్తున్నారు. కాగా, నిందితులు సీసీటీవీ కెమెరాలకు చిక్కకుండా ప్రత్యేక పద్ధతిని అనుసరించి నిధులను కాజేసినట్టు విచారణలో బయటపడింది.ఒక వ్యక్తి నగదును తీసుకెళ్లే సమయంలో మిగిలినవారు అతడి చుట్టూ కెమెరాకు అడ్డుగా నిలబడేవారని అధికారులు తెలిపారు. నగదును సమీపంలోని బాత్‌రూమ్‌లో దాచిపెట్టి, అవకాశం దొరికినప్పుడల్లా బయటకు తీసుకెళ్లేవారని వెల్లడైంది. ట్రస్టు అధికారులతో సన్నిహిత సంబంధాలు ఉండటంతో వారిని ఎవరూ తనిఖీ చేయలేదని కూడా దర్యాప్తులో తేలింది.ఇక, కౌంటింగ్ రూమ్‌కు చెందిన ఒక తాళం చెవి నిందితులలో ఒకడైన టిన్నూ యాదవ్ దగ్గరా, మరొకటి బ్యాంకు సిబ్బంది దగ్గర ఉండేది. నాలుగు విరాళాల పెట్టెలలో జమ చేసిన నగదును, 11 మంది బ్యాంకు సిబ్బంది, ఆలయ ట్రస్ట్ నుంచి మరో ముగ్గురితో సహా మొత్తం 14 మంది సభ్యుల బృందం లెక్కించేది. వీరందరి పాత్రపై ప్రస్తుతం సిట్ దర్యాప్తు సాగిస్తోంది.ఆలయంలో భద్రతా నిబంధనలు పాటించకపోవడం, సీసీటీవీ ఫుటేజీని నిర్ణీత కాలం పాటు భద్రపరచకపోవడంతో పాటు విరాళాల లెక్కింపు ప్రక్రియలో కూడా అనేక లోపాలు ఉన్నట్లు సిట్ గుర్తించింది. దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో మరికొందరిపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం

# రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ..

**1.06 కోట్ల కుటుంబాలకు లబ్ధి!**

**పౌరసరఫరాల శాఖ పకడ్బందీ ఏర్పాట్లతో పంపిణీ**

**మొత్తం 3.41 కోట్ల మంది లబ్ధిదారులకు ప్రయోజనం**

**ముందుగానే చౌకధరల దుకాణాలకు**

**2.15 లక్షల టన్నుల బఫర్ స్టాక్**

**నేరుగా తమకు కేటాయించిన బియ్యాన్ని పొందే అవకాశం**

**గోదాముల సమస్యల పరిష్కారం-కేంద్రం సూచనలు**

. హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

పౌరసరఫరాల శాఖ పకడ్బందీ ఏర్పాట్లతో ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతోంది. ఈ విడతలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 1.06 కోట్ల అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయనున్నారు. దీని ద్వారా మొత్తం 3.41 కోట్ల మంది లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనం చేకూరనుంది. జులై కోటా పంపిణీ నిమిత్తం పౌరసరఫరాల శాఖ సుమారు 2.15 లక్షల టన్నుల బియ్యాన్ని ఇప్పటికే సిద్ధం



చేసి, జిల్లాల వారీగా సరఫరాను పూర్తి చేసింది.

**ముందుగానే చౌకధరల దుకాణాలకు బఫర్ స్టాక్**

జులై నెలకు సంబంధించి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పౌరసరఫరాల శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందుకోసం 2.15 లక్షల టన్నుల బఫర్ స్టాక్‌ను (అదనపు నిల్వలను) గడువు కంటే ముందే రాష్ట్రంలోని అన్ని చౌకధరల దుకాణాలకు (రేషన్ షాపులకు) విజయవంతంగా తరలించింది. దీనివల్ల నెల ప్రారంభంలోనే కార్డుదారులు ఎటువంటి నిరీక్షణ లేకుండా నేరుగా తమకు కేటాయించిన బియ్యాన్ని పొందే అవకాశం లభిస్తుంది.

**గోదాముల సమస్యల పరిష్కారం-కేంద్రం సూచనలు**

గతంలో యాసంగి ధాన్యం కొనుగోళ్ల రాక నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ గోదాముల్లో నిల్వ సామర్థ్యం, స్థల లభ్యత సమస్య తీవ్రంగా మారింది. ఈ సమస్యను సమర్థవంతంగా అధిగమించేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం ఒక కీలక సూచన చేసింది. ఒకేసారి మూడు నెలల కోటాను పంపిణీ చేయాలని సూచించడంతో, గత ఏప్రిల్-జూన్ మాసాలకు సంబంధించిన మూడు నెలల సన్నబియ్యాన్ని పౌరసరఫరాల శాఖ ఏప్రిల్ నెలలోనే లబ్ధిదారులకు ఏకకాలంలో పంపిణీ చేసింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన మొత్తం 6.43 లక్షల టన్నుల కోటాలో, దాదాపు 95 శాతం అనగా 6.08 లక్షల టన్నుల బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే లబ్ధిదారులకు విజయవంతంగా అందజేసి రికార్డు సృష్టించింది. తద్వారా గోదాములపై ఉన్న నిల్వల భారం తగ్గడమే కాకుండా, పేదలకు ముందస్తుగా రేషన్ అందింది.

# బండి భగీరథ్ పోక్సో కేసు.. బాధితురాలికి హైకోర్టు నోటీసులు

**బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ**

**బాధితురాలి వాదన వినేందుకు ఆమెకు నోటీసులు జారీ**

**కేసు విచారణను ఎల్లుండికి వాయిదా వేసిన హైకోర్టు**

**ప్రస్తుతం చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న భగీరథ్**

అన్వేషనేత్రం ప్రతినిధి

పోక్సో కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న బండి భగీరథ్ దాఖలు చేసిన రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. తనపై నమోదు చేసిన కేసు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, ఎలాంటి తప్పూ చేయలేదని, పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తున్నానని భగీరథ్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో బెయిల్ మంజూరు చేయాలని న్యాయస్థానాన్ని కోరారు.అయితే బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే ముందు బాధితురాలి వాదన కూడా వినాల్సి ఉందని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు కౌంటర్ దాఖలు చేయాలని బాధితురాలికి నోటీసులు జారీ చేసింది. అనంతరం కేసు తదుపరి విచారణను ఎల్లుండికి వాయిదా వేసింది.మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో బండి భగీరథ్‌పై మే 8న పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. అనంతరం పరారైన అతణ్ని మే 16న పోలీసులు అరెస్టు చేసి చర్లపల్లి జైలుకు తరలించారు.ఇంజినీరింగ్ పరీక్షలు రాసేందుకు వీలుగా ఈ నెల 20 నుంచి 24 వరకు మధ్యంతర బెయిల్ మంజూరైంది. గడువు ముగియడంతో గత వారం మళ్లీ చర్లపల్లి జైలుకు తరలించారు. ప్రస్తుతం రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు ఎల్లుండి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై ఆసక్తి నెలకొంది.

# ధర్వేశిపురంలో రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



ధర్వేశిపురం,జులై 1 ( అన్వేషనేత్రం ):

సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రైతులందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ పట్టణ మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి తన సతీమణితో కలిసి ధర్వేశిపురంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించి తిరిగి అధికారంలోకి రావాలని, పార్టీ అధినేత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు వంటి పథకాల ద్వారా రైతులకు అండగా నిలిచారని, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చారని పేర్కొన్నారు. పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రావుల రేణుక, బండ మధుసూదన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వంటల అవినాష్ పాల్గొన్నారు.

# ఓర్చుకోలేక బీజేపీ నేతలు మూర్ఖపు విమర్శలు చేస్తున్నారు: మల్లు రవి

**తెలంగాణలో రాముడి ఆదర్శ పాలన సాగుతోందన్న మల్లు రవి**

**అయోధ్య రాముడి సొమ్మును బీజేపీ దిగమింగిందని ఆరోపణ**

**రాహుల్ ప్రధాని కావడం ఖాయమని ధీమా**

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణలో సాగుతోంది రాముడి ఆదర్శ పాలన అని ఆ పార్టీ సీనియర్ నేత, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. దేవుడి సొమ్మును కూడా దిగమింగిన బీజేపీకి ఇక పుట్టగతులుండవు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సర్వజన సంక్షేమమే ధ్యేయంగా దూసుకుపోతుంటే, ఓర్వలేక బీజేపీ నేతలు మూర్ఖపు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.తెలంగాణలో ఉనికి కోసం ఆరాటపడుతున్న బీజేపీ... దేశంలో అత్యంత అవినీతి, నియంతృత్వ ధోరణులతో ఒక 'రావణాసుర పాలన' సాగిస్తోందని మల్లు రవి ధ్వజమెత్తారు. ఇటీవల తెలంగాణలో పర్యటించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పర్యటన ఒక 'అట్టర్ ఫ్లాప్ షో' అని ఎద్దేవా చేశారు. ఇక్కడ కాంగ్రెస్‌ను గద్దె దించడం ఎవరి వల్లా కాదని, తెలంగాణ సమాజం మత విద్వేష రాజకీయాలను ఎన్నటికీ ఆదరించదని స్పష్టం చేశారు.అయోధ్య రాముడి పేరుతో 40 ఏళ్లుగా రాజకీయం చేస్తున్న బీజేపీ... చివరకు ఆ దేవుడి సొమ్మును కూడా వదలకుండా మింగేసిందని తీవ్ర ఆరోపణలు చేశారు. స్వయంగా యూపీలోని అయోధ్య వాసులే ఆ పార్టీ అవినీతిపై ఆగ్రహంతో ఉన్నారని, దేశంలో కమలం పార్టీకి కాలం చెల్లిందన్నారు. విభజన రాజకీయాలు చేస్తున్న బీజేపీకి రాబోయే సార్వత్రిక ఎన్నికలే చివరివని, త్వరలోనే దేశం 'బీజేపీ ముక్త్ భారత్' కాబోతుందని జోస్యం చెప్పారు. రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీయడం, రాహుల్ గాంధీ ప్రధాని పీఠాన్ని అధిరోహించడం ఖాయమని మల్లు రవి ధీమా వ్యక్తం చేశారు.

# వెనెజువెలాలో ఏం జరిగింది?..


**కీలక అవయవాలు లేకుండా తిరిగొచ్చిన భారత నావికుడి మృతదేహం!**

**వెనెజువెలాలో మరణించిన భారత నావికుడు రాకేశ్ చౌహాన్**

**గుండె, ఊపిరితిత్తులు, మెదడు సహా కీలక అంతర్గత అవయవాలు లేవని పోస్టుమార్టంలో వెల్లడి**

**ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, కంపెనీపై చర్యలు తీసుకోవాలని కుటుంబం డిమాండ్**

విదేశంలో ఉద్యోగం చేస్తూ మరణించిన తమ కుమారుడి మృతదేహాన్ని చూసి ఆ కుటుంబం కకావికలమైంది. దేహంలో కీలకమైన అంతర్గత అవయవాలు ఏవీ లేకుండా ఖాళీగా అప్పగించడంతో వారు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ అమానవీయ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబం ప్రభుత్వాన్ని కోరుతోంది. ఉత్తరప్రదేశ్‌లోని దేవరియా జిల్లాకు చెందిన రాకేశ్ చౌహాన్ (33) కథ ఇది.వివరాల్లోకి వెళితే... దేవరియా జిల్లా, లగ్గా బజార్ టోలాకు చెందిన రాకేశ్ చౌహాన్.. వెనెజువెలాలో 'ఎక్స్‌ఫినిటీ' అనే కంపెనీకి చెందిన మర్చంట్ నౌకలో నావికుడిగా పనిచేస్తున్నాడు. ఈ ఏడాది మే నెలలో ఓడలో కిందపడి గాయపడ్డాడని, తర్వాత గుండెపోటుతో మరణించాడని కంపెనీ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చింది. దాదాపు నెల రోజుల తర్వాత జూన్ 4న రాకేశ్ మృతదేహం స్వగ్రామానికి చేరింది. అయితే, మృతదేహంపై ఉన్న కుట్లు చూసి కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చింది.




8 సార్లు పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారు దిగ్గజ నాయకుడు శ్రీ నంది ఎల్లయ్య గారి జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నాము..

మీ

జెల్లపల్లి నరేందర్ టీపీసీసీ ఎస్సిడిపార్ట్మెంట్

సీనియర్ ఉఫాధ్యక్షులు రాజేంద్రనగర్ నియోజకవర్గం

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సంజయ్ జాజు..????



రాష్ట్రప్రభుత్వ నూతన ప్రధానకార్యదర్శిగా సంజయ్ జాజు డాక్టర్ బిఆర్అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శిగా విధులు నిర్వహించిన రామకృష్ణారావు ఈరోజు పదవివిరమణ చేయడంతో ఆయన స్థానంలో 1992 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శిగా నియమిస్తూ ప్రభుత్వం జూన్ 26న ఉత్తర్వులు జారీ చేసింది. ఈ..ఉత్తర్వుల మేరకు సంజయ్ జాజు నూతన సీఎస్‌గా బాధ్యతలు చేపట్టారు.








నకిరేకల్ నియోజకవర్గం :-

రైతే దేశానికి వెన్నెముక అని నమ్మే వ్యక్తుల్లో నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ప్రథములు. ఆయనకు వ్యవసాయం అంటే ఎంతో మక్కువ. ఏ కాస్త సమయం దొరికినా తన వ్యవసాయ క్షేత్రంలో రైతు అవతారమెత్తి ఇట్టే ఇమిడిపోతారు. ఈరోజు వరి మొలక అలుకుతూ రైతులా మారిన ఎమ్మెల్యే.





తెలంగాణ నూతన డీజీపీ సీవీ ఆనంద్ గారిని డీజీపీ ఆఫీస్ లో మర్యాద పూర్వకంగా కలిసి శు



భాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి వర్యులు మోతుక్కు పల్లి నర్సింహులు, మాదిగ మహా శక్తి రాష్ట్ర నేతలు ముంజగళ్ళ విజయ్ కుమార్ ప్రో "కనకయ్య, వంగపల్లి శ్రీను, అద్వకేట్ సగరపు ప్రసాద్, పోచయ్య,తదితరులు పాల్గొన్నారు













RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ | తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# వైద్యశాస్త్ర పితామహుడు సుశ్రుతుడు



ప్రతి సంవత్సరం జులై 1న మనం 'జాతీయ వైద్యుల దినోత్సవం' జరుపుకుంటాం. ఈ రోజు కేవలం వైద్యులకు కృతజ్ఞతలు తెలుపుకోవడమే కాదు, మానవ ఆరోగ్యంకోసం వారుపడుతున్న శ్రమను గుర్తించే అపురూపమైన సందర్భం. ఆధునిక వైద్యశాస్త్రం నేడు సాంకేతికతతో ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ శస్త్రచికిత్స అంటే సర్జరీ రంగంలో వేల ఏళ్ల క్రితమే అత్యున్నత ప్రమాణాలతో పునాదులు వేసిన మేధావి, మహర్షి సుశ్రుతుడు. ప్రాచీనకాలంలోనే కత్తిని పట్టుకుని అద్భుతమైన శస్త్రచికిత్సలను నిర్వహించి, మానవ శరీర నిర్మాణాన్ని శాస్త్రీయంగా ఆవిష్కరించిన ఆయనను, నేడు ప్రపంచం ఏకగ్రీవంగా 'ప్లాస్టిక్ సర్జరీ పితామహుడు' (ఫాదర్ ఆఫ్ ప్లాస్టిక్ సర్జరీ)గా గౌరవిస్తోంది. ఆధునిక వైద్య ప్రపంచానికి దిక్సూచిలా నిలిచిన ఆ మహనీయుని వైజ్ఞానిక వారసత్వం, నాటి నుంచి నేటి వరకు వైద్య రంగానికి నిరంతర స్ఫూర్తినిస్తూనే ఉంది. ఈ వైద్యరంగ పితామహుడు సుశ్రుత మహర్షిఎప్పుడు పుట్టారు అనే దానిపై చారిత్రక ఆధారాల ప్రకారం ఆయన క్రీస్తుపూర్వం 6వ శతాబ్దం (సుమారు 600 బిసి) కాలానికి చెందిన వారని భావిస్తారు. ఆయన వారణాసి పుట్టారు. సుశ్రుతుడు కాశీ రాజు అయిన దీవోదాసు ధన్వంతరి దగ్గర విద్యాబోధనను కొనసాగించారని 'సుశ్రుత సంహిత' ద్వారా తెలుస్తుంది. దీవోదాసు ధన్వంతరి శిష్యునిగా వైద్య విద్యను అభ్యసించారు. చాశ్రీంశీ =ఋుం - ఎల్‌నినోను ఎదుర్కోవడమెలా? సుశ్రుతుడు రచించిన 'సుశ్రుత సంహిత' ప్రాచీన భారతీయ వైద్యశాస్త్రంలో ఒక అద్భుతం. ఇందులో శస్త్రచికిత్సకు సంబంధించిన పద్ధతులు, శరీర నిర్మాణం, వ్యాధి నిర్ధారణ, చికిత్స గురించి చాలా స్పష్టంగా వివరించబడ్డాయి. ఇది కేవలం ఒక గ్రంథం కాదు, అప్పటి కాలపు వైద్యుల కోసం రూపొందించిన సమగ్ర మార్గదర్శిని. ప్లాస్టిక్ సర్జరీతో వీరు అద్భుతమైన ఆవిష్కరణలు చేశారు. సుశ్రుతుడిని 'ప్లాస్టిక్ సర్జరీ పితామహుడు' అని పిలవడానికి ప్రధాన కారణం ఆయన ఆ కాలంలోనే చేసిన 'రైనోప్లాస్టీ' అంటే ముక్కు పునర్నిర్మాణం అద్భుతంగా చేశారు. శిక్షా స్మృతిలో భాగంగా ముక్కు కోయబడిన వ్యక్తులకు, సుశ్రుతుడు రోగి బుగ్గనుండి చర్మాన్ని సేకరించి, దానిని ముక్కు ఆకారంలో మలిచి అమర్చేవారు. దీని కోసం ఆయన ఉపయోగించిన పరిజ్ఞానం నేటి ఆధునిక ప్లాస్టిక్ సర్జరీకి ప్రాథమిక పునాది. ఇది కేవలం సౌందర్యం కోసమే కాకుండా, ప్రమాదాలు లేదా శిక్షల వల్ల దెబ్బతిన్న అవయవాలను పునర్నిర్మించి, మనిషికి గౌరవప్రదమైన జీవనాన్ని ప్రసాదించడం ఆయన లక్ష్యం. సుశ్రుతుడు కేవలం ప్లాస్టిక్ సర్జరీకే పరిమితం కాలేదు. ఆయన మరికొన్ని విప్లవాత్మక శస్త్రచికిత్సలు కూడా చేశారు. సుశ్రుత మహర్షిశస్త్రచికిత్స రంగంలో చేసిన అద్భుతాలు కేవలం కొన్ని పద్ధతులకే పరిమితం కాలేదు. ఆధునిక వైద్యశాస్త్రం కనుగొన్న అనేక పద్ధతులను వేల ఏళ్ల క్రితమే సుశ్రుతుడు తన 'సుశ్రుత సంహిత'లో వివరించారు. ముందుగా కంటిశుక్లాల తొలగింపు - సుశ్రుతుడు కంటి శుక్లాన్ని తొలగించడానికి 'జలౌక', 'శలాక' పరికరాలను ఉపయోగించేవారు. కంటిలోని మసకబారిన శుక్లాన్ని 'శలాక' అనే ప్రత్యేక పరికరంతో నెమ్మదిగా కంటి లోపలికి నెట్టి, చూపును తిరిగి వచ్చేలా చేసేవారు. ఆ కాలంలోనే ఇన్ఫెక్షన్ రాకుండా కంటిని శుభ్రం చేయడానికి ప్రత్యేకమైన మూలికల రసాలను, కట్టుకట్టే పద్ధతులను ఆయన వివరించారు. దీనినే అప్పట్లో 'కోచింగ్' అని పిలిచేవారు. మోదమా.. ఖేదమా? శస్త్రచికిత్స తర్వాత రోగి కంటికి పట్టీవేసి, కొంతకాలం విశ్రాంతి తీసుకోమని సూచించేవారు. ప్రసూతి శాస్త్రంలో కూడా వీరు అందవేసిన చేయి. సుశ్రుతుడు ప్రసూతి వైద్యంలో అత్యున్నత ప్రమాణాలు పాటించేవారు. ప్రసవ సమయంలో శిశువు సరైన స్థితిలో లేనప్పుడు సుశ్రుతుడు తన నైపుణ్యంతో శిశువును బయట నుండే చేతులతో సున్నితంగా తిప్పి సాధారణ ప్రసవానికి వీలు కల్పించేవారు. ఒకవేళ సాధారణ ప్రసవం అసాధ్యమని తెలిసినప్పుడు, అత్యంత జాగ్రత్తగా శస్త్రచికిత్స చేసి తల్లిని, బిడ్డను రక్షించే పద్ధతులను ఆయన సంహితలో పేర్కొన్నారు. మరో వైద్యుడి పర్యవేక్షణలో అనుభవజ్ఞులైన నర్సుల సహాయంతో ఈ ప్రక్రియలు జరిపేవారు. సుశ్రుత మహర్షి సేవలు కేవలం వైద్యానికే పరిమితం కాకుండా, మానవత్వం, శాస్త్రీయ దృక్పథంతో కూడినవి. ఆయన ప్రస్థానం ప్రతి వైద్యుడికి ఒక గొప్ప ప్రేరణ. సుశ్రుతుడు తన విద్యార్థులకు కేవలం వైద్యం నేర్పడమే కాకుండా, వైద్యుడికి ఉండాల్సిన నైతిక విలువలను కూడా బోధించారు. 'వైద్యుడు దయాగుణం కలిగి ఉండాలి, రోగికి అన్యాయం చేయకూడదు, రోగిని తన కుటుంబ సభ్యునిగా భావించి సేవ చేయాలి' అని ఆయన చెప్పేవారు. మృతదేహాలను ఉపయోగించి శస్త్రచికిత్సను అభ్యసించాలని ఆయన సూచించడం, అప్పట్లోనే ఆయన ఎంతటి శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండేవారో తెలియజేస్తుంది. జులై 1న 'జాతీయ వైద్యుల దినోత్సవం' సందర్భంగా మనం కేవలం ఆధునిక వైద్యులను మాత్రమే కాకుండా, ఈ వైద్య శాస్త్రానికే మూలపురుషుడైన సుశ్రుత మహర్షిని మనస్ఫూర్తిగా స్మరించుకోవాలి. వైద్య వృత్తిని కేవలం ఒక ఆదాయ వనరుగా కాకుండా, 'సేవ'గా భావించిన మహర్షి అడుగుజాడల్లో నడవడం, రోగిపట్ల కరుణను, చికిత్సలో ఖచ్చితత్వాన్ని పాటించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి. మన ప్రాచీన భారతీయ వైద్య విజ్ఞానం ప్రపంచానికి అందించిన వెలుగులు, భవిష్యత్ తరాలకు కూడా స్ఫూర్తినిస్తూనే ఉంటాయి. అటువంటి మహనీయుని జీవిత చరిత్ర మనలో ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా వైద్య విద్యార్థులకు నిరంతర ప్రేరణగా నిలుస్తుంది అని భావిస్తూ.. దైవాంశ సంభూతులైన వైద్యులందరికీ కూడా పేరుపేరునా వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు, జేజేలు, వందనాలు.

# ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌లు నిషేధం

**దుబాయ్:**

యుఎఇ జాతీయ విమానయాన సంస్థ ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌ల వాడకాన్ని నిషేధించింది. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుండి అమల్లోకి వచ్చింది. కొత్త నిబంధన ప్రకారం, ప్రయాణీకులు తమ క్యాబిన్ బ్యాగేజీలో 100 వాట్-అవర్స్ కంటే తక్కువ సామర్థ్యం గల పవర్ బ్యాంక్‌ను తీసుకెళ్లవచ్చు. కానీ పవర్ బ్యాంక్‌ను విమానం అంతటా ఉపయోగించకూడదు. స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఛార్జ్ చేయడానికి లేదా విమానం సీటులోని విద్యుత్ సరఫరాను ఉపయోగించి పవర్ బ్యాంక్‌లను రీఛార్జ్ చేయడానికి పవర్ బ్యాంక్‌లను ఉపయోగించలేరు. ప్రమాదాలను తగ్గించడానికి, భద్రతను దృష్టిలో ఉంచుకోవడానికి ఈ చర్య తీసుకున్నట్లు ఎమిరేట్స్ అధికారులు తెలిపారు. అన్ని ఎమిరేట్స్ విమానాల్లో సీటులో ఛార్జింగ్ సౌకర్యాలు ఉన్నాయి. అయితే, ప్రయా




ణీకులు తమ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు %-% ముఖ్యంగా సుదూర విమానాల్లో %-% తమ పరికరాలను పూర్తిగా ఛార్జ్ చేయాలని ఎమిరేట్స్ తెలిపింది. ప్రయాణీకుల చేతుల్లో ఉన్న అన్ని పవర్ బ్యాంక్‌లు సామర్థ్యం, రేటింగ్ సమాచారాన్ని కలిగి ఉండాలి. పవర్ బ్యాంక్‌లను విమానం యొక్క ఓవర్‌హెడ్ స్టోవేజ్ బిన్‌లో ఉంచకూడదని ఎమిరేట్స్ ఆంక్షలు జారీ చేసింది. వాటిని సీటు జేబులో లేదా వాటి ముందు సీటు కింద ఉన్న బ్యాగ్‌లో ఉంచాలి. చెక్డ్ లగేజీలో పవర్ బ్యాంకులు అనుమతించబడవు. పవర్ బ్యాంకులలో ఉపయోగించే లిథియం బ్యాటరీల వల్ల కలిగే ప్రమాదాలను నివారించడానికి ఈ చర్య తీసుకోబడిందని వారు పేర్కొన్నారు.

## యుద్ధ విమానాల తయారీ పోటీలో అదానీ, టాటా..

న్యూఢిల్లీ : ఐదో తరానికి చెందిన యుద్ధ విమానాలను తయారు చేసేందుకు ఏడు భారతీయ కంపెనీలు రక్షణ మంత్రిత్వ శాఖకు బిడ్లు సమర్పించాయి. అమెరికా, రష్యా, చైనా దేశాలు ఈ తరహా యుద్ధ విమానాలను దేశీయంగానే తయారు చేసుకుంటున్నాయి. వాటి సరసన చేరాలని నిర్ణయించుకున్న రక్షణ శాఖ దేశీయ కంపెనీల నుంచి బిడ్లను ఆహ్వానించింది. అత్యాధునిక మధ్య శ్రేణి యుద్ధ విమానాల (ఎఎంసిఎ) తయారీకి ప్రముఖ సంస్థలైన ఎల్ అండ్ టి, హాల్, అదానీ డిఫెన్స్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, కల్యాణ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ ముందుకు వచ్చాయి. 2030వ దశకం మధ్య నాటికి ఈ విమానాలు రక్షణ శాఖకు అందుతాయి.

# తొలి ట్రిలియనీర్ దిశగా కుబేర ఎలాన్‌మస్క్ రికార్డు ..!

**ఇంటర్నెట్ :**

ఎలాన్‌మస్క్ రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ ప్రకారం %ా% ఎలాన్ మస్క్ చరిత్రలో తొలి వ్యక్తిగా 500 బిలియన్ డాలర్లకుపైగా సంపత్తి కలిగిన వ్యక్తిగా నిలిచారు. ఇది ప్రధానంగా టెస్లా షేర్ల విలువ పెరగడం, ఆయన ఇతర కంపెనీలు.. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, రాకెట్ కంపెనీ స్పేస్‌ఎక్స్.. విలువ పెరగడం వల్ల సాధ్యమైంది. బుధవారం మధ్యాహ్నం ఫోర్బ్స్ బిలియనేర్స్ జాబితాలో మస్క్ సంపత్తి 500.1 బిలియన్ డాలర్లుగా నమోదైంది. టెస్లా షేర్లు బుధవారం సుమారు 4 శాతం పెరిగి, మస్క్ సంపత్తిలో మరో 7 బిలియన్ డాలర్లు చేరువయ్యాయి. ఈ ఏడాదిలో టెస్లా షేర్లు 14 శాతం పైగా పెరిగాయి. సెప్టెంబర్ 15 నాటికి మస్క్ టెస్లాలో 12.4 శాతం వాటా కలిగి ఉన్నారు.

## టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక

వాహన అమ్మకాలు తగ్గడం, లాభాల ఒత్తిళ్లు వంటి సమస్యలతో టెస్లా షేర్లు "ప్రధాన ఏడు టెక్ కంపెనీలు" టెక్ స్టాక్‌లలో తక్కువ పెరుగుదల చూపాయి. ఇటీవల మస్క్ సుమారు 1 బిలియన్ డాలర్లు విలువైన టెస్లా షేర్లు కొని, కంపెనీ భవిష్యత్తుపై విశ్వాసం చూపించారు. గత నెలలో టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక ప్రతిపాదించింది, అలాగే ఆయనకు ఎక్కువ వాటా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, స్పేస్‌ఎక్స్ కంపెనీల విలువ కూడా ఈ ఏడాదిలో పెరిగాయి. జూలైలో ఎక్స్ ఎఐ విలువ సుమారు 75 బిలియన్ డాలర్లుగా ఉంది. సిఎన్‌బిసి ప్రకారం %ా% ఎక్స్ ఎఐ 200 బిలియన్ విలువను సాధించడానికి ప్రయత్నిస్తోంది. కానీ మస్క్ ఆ సమయంలో ఇలాంటి ప్లాన్ లేదని చెప్పారు.రానున్న రోజుల్లో మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు టెస్లా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. రానున్న రోజుల్లో రోబోట్యాక్సీ, ఎఐ మార్కెట్ విస్తరణ వంటి లక్ష్యాలను పెట్టింది. ఈ పనితీరు లక్ష్యాలను ఎలాన్‌మస్క్ సాధిస్తే ప్రతిపాదిత ప్రోత్సాహక ప్యాకేజీ కింద ఆయనకు భారీగా షేర్లు సమకూరనున్నాయి. దాదాపు 900 బిలియన్ డాలర్లు సమకూరనున్నట్లు అంచనా. దాంతో ఆయన సంపద విలువ ట్రిలియన్ డాలర్లు దాటిపోవచ్చని అంచనా. అయితే ప్రస్తుతం ఆయన కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నారు. చైనాలోని బీవైడీ తదితర కంపెనీల నుంచి పోటీ కూడా పెరిగింది. జర్మనీలో కూడా అమ్మకాలు పడిపోయాయి. ఈయూ దేశాల్లోను ఇదే పరిస్థితి. భారీ విస్తరణ అంచనాలను వెల్లడించింది.

## రెండవ అతి సంపన్నుడిగా లారీ ఎల్లిసన్

స్పేస్‌ఎక్స్ సుమారు 400 బిలియన్ డాలర్ల విలువతో ఇన్సైడర్ షేర్లు విక్రయించి నిధులు సమీకరించడానికి ప్రయత్నిస్తోందని జూలైలో బ్లూమ్బెర్గ్ తెలిపింది. ఈ కంపెనీల విలువ పెరగడం వల్ల మస్క్ సంపత్తి ఇప్పటివరకు రానంత ఎక్కువ స్థాయికి చేరింది. ఒరాకిల్ స్థాపకుడు లారీ ఎల్లిసన్ రెండవ అతి సంపన్నుడిగా, సుమారు 350.7 బిలియన్ డాలర్లు సంపత్తి కలిగి ఉన్నారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ | తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# గూగుల్‌లో 100 మంది ఉద్యోగులపై వేటు

**గూగుల్ :**

టెక్ దిగ్గజం గూగుల్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసింది. క్లౌడ్ విభాగంలో డిజైన్ సంబంధిత రంగాల్లో పనిచేసే 100 మందిని ఈ వారం తొలగించినట్లు సీఎన్‌బీసీ వెల్లడించింది. వీరిలో క్వాంటిటేటివ్ యూజర్ ఎక్స్‌పీరియన్స్ రీసెర్చ్ బృందం, ప్లాట్‌ఫామ్ అండ్ సర్వీస్ ఎక్స్‌పీరియన్స్ టీం లో సభ్యులు అధికంగా ఉన్నారు.వీరు వినియోగదారుల తీరును డేటా, సర్వేలు, రీసెర్చ్ ఆధారంగా విశ్లేషించే రోల్స్‌లో పనిచేస్తున్నారు. వీరు ఇచ్చే సమాచారం ఆధారంగా గూగుల్ ప్రొడక్ట్‌లను డిజైన్ చేస్తుంది. దీంతోపాటు కొన్నిరకాల క్లౌడ్ డిజైన్ టీమ్‌లను సగానికి కుదించినట్లు తెలుస్తోంది. తాజాగా ఉద్యోగాలు కోల్పోయినవారిలో అత్యధికంగా అమెరికన్లే ఉన్నారు. ఇక మిగిలినవారిని ప్రత్యామ్నాయ పోస్టుల్లో నియమించింది. కృత్రిమ మేధలో కీలకంగా మారేందుకు గూగుల్ చేపట్టిన పున: వ్యవస్థీకరణలో భాగంగానే ఈ లేఆఫ్‌లు విధించారు. గత నెల జెమినీ, ఏఐ ఓవర్ వ్యూ విభాగాల్లో పనిచేస్తున్న 200 మందికి పైగా కాంట్రాక్ సిబ్బందిని గూగుల్ తొలగించింది. ఈ చర్యలతో ఆ సంస్థలోని చాలామంది సిబ్బందిలో ఉద్యోగ భద్రత, తక్కువ వేతనాలు వంటివాటిపై ఆందోళన చెందుతున్నారని వైర్డ్ సంస్థ కథనంలో పేర్కొంది. అయితే ఉద్యోగులు పని వాతావరణంపై మేనేజ్‌మెంట్‌ను ప్రశ్నించినందుకే ఈ చర్యలు తీసుకొన్నట్లు ప్రచారం కూడా జరిగింది. ఇక ఈ ఏడాది ప్రారంభంలో క్లౌడ్ విభాగంలో సిబ్బందిని గణనీయంగా తగ్గించింది. తమ వ్యాపారానికి కీలక విభాగాలకు దృష్టిసారించాల్సిన అవసరం ఉందని నాడు గూగుల్ పేర్కొంది. గ్లోబల్ బిజినెస్, ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్ డివిజన్‌లో కూడా తన సిబ్బందిని తగ్గించుకుంది. ఇక 2025 ప్రారంభంలో మానవ వనరుల విభాగం, హార్డ్‌వేర్, సెర్చ్, యాడ్స్, మార్కెటింగ్, ఫైనాన్స్, కామర్స్ విభాగాల ఉద్యోగులకు వాలంటరీ ఎగ్జిట్ ప్యాకేజీని ప్రకటించింది.

## మిడిల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి

గూగుల్ మేనేజ్‌మెంట్‌లోని వరుస క్రమాన్ని బాగా తగ్గిస్తోంది. మూడోవంతు మధ్యస్థాయి మేనేజర్లను తొలగించింది. చిన్న టీంలను పర్యవేక్షించేవారు ఈ జాబితాలో ఉన్నారు. నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, కార్యకలాపాలను ఓ దారిలోకి తీసుకురావడానికి ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. 2024 డిసెంబర్ నాటికి లేఆఫ్‌ల తర్వాత 1,83,323 మంది ఉద్యోగులు ఈ సంస్థలో పనిచేస్తున్నారు.







ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లాలో స్థానిక న్యూ వివేరా హోటల్లో టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర వైస్ చైర్మన్ బందెల రాజభద్రయ్య గారిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులిగిల్ల బాలయ్య గారు స్వాగతం పలుకుతూ శాలువాలతో సత్కరించి ఆహ్వానించడం జరిగింది ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ మరియు మానకొండూరు ఎమ్మెల్యే రాష్ట్ర రథసారథి డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ గారి పిలుపు మేరకు సర్ కార్యక్రమంపై ఓటర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి దళిత ఓటర్లను చైతన్య పరిచి ఒక్క ఓటు కూడా రద్దు కాకుండా స్థానిక ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు మరియు మండల కమిటీ అధ్యక్షులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టంగా అమలుపరిచి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలలో క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలని రాజభద్రయ్య గారు కోరారు..ఈ కార్యక్రమంలో సర్దార్ రాజశేఖర్, దోపేటి క్రాంతి కుమార్,బ్రాహ్మణపెల్లి మహేష్ కుమార్, కోడం బాలు షాపురం నిరంజన్ అనుముల కొండల రెడ్డి విజయ్ దేవేందర తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో రైతులకు బంగారు భవిష్యత్: ఎమ్మెల్యే మందుల శామ్యూల్




**తుంగతుర్తి/మోత్కూర్ జులై 1 ( అన్వేషనేత్రం న్యూస్ ):**

రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ఆయిల్ పామ్ సాగును విస్తృతంగా ప్రోత్సహించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ అన్నారు. మోత్కూర్ మండలం పొడిచేడు గ్రామంలో ఎమ్మెల్యే మందుల శామ్యూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సదస్సుకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ మొక్కలను నాటి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే మందుల శామ్యూల్ మాట్లాడుతూ, సంప్రదాయ పంటలతో పాటు భవిష్యత్ మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. వంటనూనెలకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో ఆయిల్ పామ్ రైతులకు స్థిరమైన ఆదాయాన్ని అందించే పంటగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలు, సాంకేతిక సహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టి వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తే అధిక దిగుబడులతో పాటు మంచి ఆదాయం పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతు నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా - ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు

నకిరేకల్ నియోజకవర్గం, కేతేపల్లి మండలం, బండపాలెం వాస్తవ్యులు శ్రీ వంగూరి శ్రీనివాసులు (ఆటో డ్రైవర్) గారు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. కుటుంబ సభ్యులు సహాయం కోసం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారిని సంప్రదించారు.

వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గారు చికిత్స నిమిత్తం రూ. 2,50,000 విలువగల నాజ అందించి వారి కుటుంబానికి అండగా నిలిచారు.




## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మందుల సామెల్



**అన్వేషనేత్రం,హైదరాబాద్ జూన్ 1:**

సీఎంను మర్యాదపూర్వక కలిసి ఎమ్మెల్యే.తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్వేల్ బుధవారం హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసాతో పెట్టుబడుల సాయం అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన విషయాలను చర్చించారు సహకరించాలని కోరారు. నిరుద్యోగల సమస్యపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు.సీఎం స్పందిస్తూ తెలంగాణ ప్రజల అభివృదే లక్ష్యంగా.. ప్రజల సంక్షేమ కోసం ఎల్లప్పుడు ముందు ఉంటానని హామీ ఇచ్చారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు అండగా ఉంటుందని తెలిపారు.


## ఆయిల్ పామ్ సాగుతో రైతులకు బంగారు భవిష్యత్: ఎమ్మెల్యే మందుల శామ్యూల్

**తుంగతుర్తి/మోత్కూర్ జులై 1 ( అన్వేషనేత్రం న్యూస్ ):**

రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ఆయిల్ పామ్ సాగును విస్తృతంగా ప్రోత్సహించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ అన్నారు. మోత్కూర్ మండలం పొడిచేడు గ్రామంలో ఎమ్మెల్యే మందుల శామ్యూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సదస్సుకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్



మొక్కలను నాటి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే మందుల శామ్యూల్ మాట్లాడుతూ, సంప్రదాయ పంటలతో పాటు భవిష్యత్ మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. వంటనూనెలకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో ఆయిల్ పామ్ రైతులకు స్థిరమైన ఆదాయాన్ని అందించే పంటగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలు, సాంకేతిక సహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టి వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తే అధిక దిగుబడులతో పాటు మంచి ఆదాయం పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతు నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.






ఈరోజు తొర్రూరు పట్టణ వాస్తవ్యులు శ్రీమతి శ్రీ తూర్పాటి వెంకటమ్మ శివ గోపాల్ దంపతుల ఏకైక పుత్రిక కృష్ణవేణి సాయి వికాస్ కన్న ల వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు






ఈరోజు డాక్టర్స్ డే పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డాక్టర్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ కిరణ్ నాయక్ గారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి డాక్టర్స్ డే శు భాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు

యాదాద్రి భువనగిరి జిల్లా

తుక్కపురం గ్రామంలో


ఆరాధ్య ఫౌండేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు కాల్వల నరేష్ గారి గ్రామంలో పెద్దమ్మ తల్లి పండగకు ముఖ్య అతిథిగా హాజరైన

తెలంగాణ ఉద్యమకారులు అరాధ్య ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్శ్రీశ్రీతాడోజు వాణి శ్రీకాంత్ రాజు గారు.. మరియు

పెద్దగాని సోమయ్య గారు

ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర నాయకులు, సూర్యాపేట జిల్లా నాయకులు, నల్లగొండ జిల్లా నాయకులు, జనగామ జిల్లా నాయకులు మరియు తొర్రూర్ మండల నాయకులు నుండి ఆరాధ్య ఫౌండేషన్ టీం పెద్దమ్మతల్లి పండగ పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..





అన్వేషనేత్రం




కొడకండ్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మరోసారి నాకు అవకాశం కల్పించిన యంగ్ అండ్ డైనమిక్ లీడర్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారికి మరియు టి పి సి సి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను. నాపై ఏనలేని విశ్వాసంతో మండల పార్టీ అధ్యక్షునిగా అప్పగించిన ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారిల సహకారంతో మండల నాయకులు ప్రజాప్రతినిధుల సమన్వయం తో ముందుకు సాగుతూ కొడకండ్ల మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, మండల అభివృద్ధికి కృషి చేస్తాను. నా నియామకానికి సహకరించిన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ మరియు పాలకుర్తి నియోజకవర్గ, కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయుచున్నాను.

# పదవి విరమణ సేవల ముగింపు కాదు

పదవి విరమణ విశ్రాంతి కాదుమరో కొత్త ప్రయాణానికి ఆరంభం అని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు అన్నారు. సూర్యాపేట పట్టణంలోని మన్నెం సదాశివరెడ్డి ఫంక్షన్ హాల్ లో పంచాయతీ రాజ్ డీఈఈ దడిపల్లి మనోహర్ గారి పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది గారుఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి గారు మనోహర్ గారిని శాలువాతో ఘనంగా సన్మానించి, బొకేను అందజేసి పదవీ విరమణ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సేవలో ఆయన నిబద్ధతతో, నిజాయితీతో







ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజాసేవలో 35 సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేసిన దడిపల్లి మనోహర్ గారు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని, పదవీ విరమణ అనేది సేవకు ముగింపు కాదని, కొత్త జీవితానికి ఆరంభమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఆయురారోగ్యాలు, ఆనందం, సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాంక్షిస్తూ మనోహర్ గారికి శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్లు చిలుముల సునీల్ రెడ్డి, సంద్రపాటి విజయ్ కుమార్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా సేవదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, పట్టణ కాంగ్రెస్ ×చీఖజ అధ్యక్షుడు వల్దాసు శ్రీను(రెబల్), పట్టణ కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు పిడమర్తి నాగరాజు(డిఆర్), జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎడ్ల వీరమల్లు యాదవ్, నాగు నాయక్, పడిదల రవి, చెంచల నిఖిల్, అబ్బాస్, శ్రీహర్ష చౌదరి తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు

చివ్వేంల మండలంలోని బాధ్య తండ గ్రామంలో బానోతు జ్యోతి లాలు నాయక్ గార్ల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, చివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్ గారుఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి గారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంలో ఇల్లు లేని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు గురైయ్యారని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, ముఖ్యమంత్రి







వర్యులు రేవంత్ రెడ్డి గారు, జిల్లా మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో సూర్యాపేట నియోజకవర్గంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయించి సొంతింటి కల సహకారం చేస్తున్నారని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో మందికి ఆశ్రయం కల్పిస్తోందని తెలిపారు. నూతన గృహంలో కుటుంబ సభ్యులు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాధ్య తండా గ్రామ కాంగ్రెస్ నాయకులు బానోతు రాజా, సైదా నాయక్, శివ, నాగేశ్వర్ రావు, చంప్లా, కృష్ణ, మోహన్, అఖిల్, రవి, శ్రీధర్, సైదా, , పాచ్య నాయక్ తండ సర్పంచ్ సోమాని, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్లు చిలుముల సునీల్ రెడ్డి, సంద్రపాటి విజయ్ కుమార్, జిల్లా సేవదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగు నాయక్, పడిదల రవి, చెంచల నిఖిల్, శ్రీహర్ష చౌదరి పాల్గొన్నారు.

# మాదిగల సంక్షేమము కోసం పాటుపడుతాము:డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

నిజామాబాద్, జూలై 1:

మాదిగ హక్కుల దండోరా (వీఎఱ) రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ ఆదేశాల మేరకు సంస్థను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడం, మాదిగ సమాజ హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని విస్తరించడం, ఎస్సీ వర్గీకరణ అమలు, సామాజిక న్యాయం సాధన లక్ష్యంగా నిజామాబాద్ ఆర్ ఌ బి గెస్ట్ హౌస్‌లో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సంస్థను బలోపేతం చేసి మాదిగ సమాజ సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజ హక్కుల సాధనలో ప్రతి నాయకుడు బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ మరియు కామారెడ్డి జిల్లాలకు చెందిన అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జీలను ప్రకటించారు.

నిజామాబాద్ జిల్లా అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జీలు:

లి నిజామాబాద్ అర్బన్ -- శ్రీ కీసర్ శేకర్ , కంపెల్లి గంగాధర్

లి నిజామాబాద్ రూరల్ -- శ్రీ గోపీ గాధేపాగ , నరేష్ దూధిమిట్ల

లి బోధన్ -- శ్రీ రావర్తి రవికుమార్, రవి

లి ఆర్మూర్ -- శ్రీమతి ఆదరి సరిత, రోజా

లి బాల్కొండ -- శ్రీ దుర్గరాజు సిర్పంగి , శ్రీనివాస్

కామారెడ్డి జిల్లా అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జీలు:

లి జుక్కల్ -- శ్రీ సాయికుమార్

లి ఎల్లారెడ్డి -- శ్రీ చందు

లి కామారెడ్డి -- శ్రీ చంద్రం

లి బాన్సువాడ -- శ్రీ ప్రవీణ్

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇన్‌చార్జీలు తమ నియోజకవర్గాల్లో సంస్థను మరింత విస్తరించి మాదిగ సమాజ అభ్యున్నతి, సామాజిక న్యాయం, ఎస్సీ వర్గీకరణ అమలు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏలుకటి జనార్ధన్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ ప్రవీణ్ నాయకులు సరిత రవర్తి రవికుమార్, కాంపెల్లి గంగాధర్, కీసర్ శేఖర్, దూధిమిట్ల నరేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.




# హైదరాబాద్‌లో రాజ్యసభ సభ్యుడు వేమ్ నరేందర్ రెడ్డి నివాసంలో ఢిల్లీ రమేష్ మర్యాదపూర్వక భేటీ

హైదరాబాద్‌లోని లిగౌరవనీయులైన రాజ్యసభ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) శ్రీ వేమ్ నరేందర్ రెడ్డిలి గారి నివాసంలో కాంగ్రెస్ నాయకులు లిఢిల్లీ



రమేష్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, రాష్ట్ర రాజకీయాలు, ప్రజా సమస్యలు మరియు పలు సమకాలీన అంశాలపై చర్చించారు. అనంతరం ఢిల్లీ రమేష్ గారు గౌరవనీయులు శ్రీ వేమ్ నరేందర్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు.

# యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా నియమితులైన శ్రీమతి కొణిదెల సురేఖమ్మ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు.



ఈ గౌరవప్రదమైన బాధ్యతకు మిమ్మల్ని ఎంపిక చేసినందుకు హృదయపూర్వక అభినందనలు మరియు కృతజ్ఞతలు.

మీ సేవా దృక్పథం, నిబద్ధతతో ఈ బాధ్యతను విజయవంతంగా నిర్వహిస్తూ, దేవస్థానం అభివృద్ధికి మరింత సేవ చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.

భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ మీపై ఉండాలని కోరుకుంటూ... మా వదినమ్మ కొణిదల సురేఖ గారికి మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు.??

బోరంపేట జయకృష్ణ ముదిరాజ్

అధ్యక్షులు. ఉప్పల్ చిరంజీవి యువత

ఉపాధ్యక్షులు. ఉప్పల్ ముదిరాజ్ సంఘం




తెలంగాణ ప్రజలు ఇప్పటికే బీఆర్ఎస్‌కు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. పదేళ్ల పాలనలో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ఆ పార్టీ, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సమస్యల కంటే రాజకీయాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోంది.

రానున్న ఎన్నికల్లో కూడా తెలంగాణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనకే మద్దతు ఇస్తారు. బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కని తీర్పు ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

-- హెచ్.ఆర్. మోహన్

అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార

# అర్హులైన ప్రతి జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ:: డి.పి.ఆర్.ఓ. వంగరి శ్రీధర్

### అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో దుష్ప్రచారం,ఫేక్ వార్తలు ప్రచారం చేస్తే చట్ట పరంగా కఠిన చర్యలు

### జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ప్రత్యేక సమావేశం



**జగిత్యాల, జూలై-01**

జిల్లాలో అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ నిబంధనలు మేరకు అక్రిడేషన్ కార్డులు జారీ చేయబడునని జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ కన్వీనర్ / జిల్లా పౌర సంబంధాల అధికారి వి. శ్రీధర్ తెలిపారు.బుధవారం జిల్లా పౌర సంబంధాల కార్యాలయంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించగా జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్ట్ లు రి అప్లై చేసేవారు మరియు నూతనంగా అప్లై చేసేవారు జూలై 5 తేది లోపు ఆన్లైన్ లో అప్లికేషన్ చేసుకోగలరని కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించిందనీ ఈ తేదీ లోగా చేసుకున్న దరఖాస్తులను తోరలో జరగబోవు 3వ కమిటీ సమావేశం నిర్వహించి నూతన 2026–28 సంవత్సరం నకు కార్డులు జారీ చేయబడునని కమిటీ తీర్మానించింది. 2022–24 సంవత్సరం నకు జారీ చేసిన అక్రిడేషన్ కార్డులు 22, జూలై, 2026 తేదీ వరకు పొడిగిస్తూ శ్రీయుత కమిషనర్ సమాచార పౌర సంబంధాల శాఖ హైదరాబాద్ గారు ఉత్తర్వులు జారీ చేసినట్లు మరియు ఈ నూతన అక్రిడిటేషన్ అప్లికేషన్ లు నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అక్రిడేషన్ కార్డుల జారీ విషయంలో కొంతమంది తప్పుడు సమాచారం ,ఫేక్ వార్తలు సోషల్ మీడియాలో ప్రచారం చేయడం గమనించడం జరిగినదనీ. ఇకముందు ఈ విధంగా ఎవరైనా ఇలాంటి చర్యలకు (దుష్ప్రచారం/ ఫేక్ వార్తలు) పాల్పడితే వారిపై కఠిన చర్యలు చట్టపరంగా తీసుకొనవడునని పేర్కొన్నారు.








**నకిరేకల్ :-**

జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లతో కలిసి కేక్ కట్ చేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ :–"ప్రజల ఆరోగ్య పరిరక్షణలో డాక్టర్ల సేవలు అమూల్యమైనవి. వైద్యులు సమాజానికి చేస్తున్న సేవలు ఎప్పటికీ మరువలేనివి" అని కొనియాడారు.

# రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా పండుగ! అన్నదాతల ఖాతాల్లోకి పెట్టుబడి సాయం

తొలి విడతలో 2 ఎకరాల రైతులకు 2,482 కోట్ల రూపాయల నిధులు..
41,37 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుంది
సీఎం రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా నిధులు విడుదల
మిగత రైతులకు దశలవారీగా జమ
.ప్రజా ప్రభుత్వ సుపరిపాలనలో పండుగలా మారిన వ్యవసాయం..
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్




# ఐజేయు కృషితో జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50 శాతం రాయితీ

## సర్క్యులర్ జారీ చేసిన జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు

టియుడబ్ల్యూజే ఐజేయు కృషితో జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50 శాతం రాయితీ లభించిందని టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా సమీపంలో గల టియుడబ్ల్యూజే ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఆయన ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా కార్యవర్గంతో కలిసి సుమారు 550 మంది సభ్యుల్లో చిన్న పిల్లలు ఉన్నవారికి 50 శాతం ఫీజులో రాయితీ కోసం జిల్లా లోని అన్ని ప్రైవేటు విద్యా సంస్థలను సంప్రదించి జిల్లా కమిటీ ద్వారా జిల్లా కలెక్టర్ కు విన్నవించామన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ జీవో లేకున్నా మానవతా దృక్పథం తో ప్రైవేటు విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ



కల్పిస్తూ సర్క్యులర్ జారీ చేశారని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు జిల్లా కార్యవర్గం పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేటు విద్యా సంస్థలతో కూడా ఈ విషయాన్ని చర్చించి అర్హులైన ప్రతి జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ అందేవిధంగా చూస్తామన్నారు. ఎవరికైనా ఈ విషయంలో ఇబ్బందులు ఎదురైతే జిల్లా కార్యవర్గం దృష్టికి తీసుకురావాలని సూచించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షనతో పాటు సమస్యల పరిష్కారానికి తమ కార్యవర్గం కృషి చేస్తుందని వివరించారు. అయితే కొందరు సభ్యులు ప్రస్తుత టియుడబ్ల్యూజే ఐజేయు కార్యవర్గం చేపట్టే జర్నలిస్టుల సంక్షేమాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా జర్నలిస్టుల కుటుంబాలకు జిల్లా వైద్య శాఖ అధికారులతో చర్చించి అన్ని రకాల వైద్య సేవలు అందించే విధంగా వారితో మాట్లాడామని, త్వరలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుకు వారు సానుకూలంగా స్పందించారన్నారు. యూనియన్ సభ్యులందరికీ గుర్తింపు కార్డులు జారీ చేస్తాం, ఇప్పటికే గుర్తింపు కార్డుల ప్రక్రియ 85 శాతం పూర్తయ్యిందని, మిగతా వారు కూడా వారి వివరాలు జిల్లా బాద్యులకు అందజేసి సహకరించాలని కోరారు. జిల్లాలో జర్నలిస్టులు హక్కుల పరిరక్షనే ధ్యేయంగా పని చేస్తున్నాం అని జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణు గోపాల్, సహాయ కార్యదర్శి గుర్రం చంద్ర శేఖర్, కార్యవర్గ సభ్యులు సంబు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో ఇందిర మహిళా శక్తి పెట్రోల్ పంపు పనులు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్లగొండ,జులై 1(అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

నల్గొండ ఎస్ఎల్బీసీ వద్ద నిర్మిస్తున్న "ఇందిర మహిళా శక్తి పెట్రోల్ పంపు" నిర్మాణ పనులను వారం రోజుల్లో పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన పెట్రోల్ పంపు నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి, పురోగతిని పరిశీలించారు. పెట్రోల్ పంపులో పనిచేసే సిబ్బందికి ఇప్పటి నుంచే ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్) ద్వారా శిక్షణ అందేలా చర్యలు తీసుకోవాలని డీఆర్డీఓ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ (ఏపీడీ) శ్రవణ్ను ఆదేశించారు. పెట్రోల్ పంపు పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో సూపర్ మార్కెట్, రెస్టారెంట్ ఏర్పాటు చేయనున్నందున, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పెట్రోల్ పంపు, సూపర్ మార్కెట్, రెస్టారెంట్కు ఉపయోగపడేలా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు, ప్రస్తుతం ఉన్న విద్యుత్ లైన్లను పూర్తిగా మార్చాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే పెట్రోల్ పంపు కలరింగ్, నేమ్ బోర్డు, ల్యాండ్స్కేపింగ్, సుందరీకరణ తదితర అన్ని పనులను ఈ నెల 7 లేదా 8వ తేదీలోపు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిర మహిళా శక్తి పెట్రోల్ పంపులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, నల్గొండ ఎస్ఎల్బీసీలో నిర్మిస్తున్న ఈ పెట్రోల్ పంపు రాష్ట్రంలోనే ఉత్తమంగా నిలిచేలా కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. అలాగే పెట్రోల్ పంపులో ఉద్యోగాల భర్తీ సందర్భంగా ఎలాంటి ఆధారం లేని మహిళలు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ తనిఖీలో డీఆర్డీఓ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ శ్రవణ్, విద్యుత్ శాఖ ఏడీ వేణుగోపాల్, డివిజనల్ ఇంజినీర్ ప్రసాదరావు, ఏఈ యాసిన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడి హక్కుల పోరాట సమితి 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నల్గొండలో జెండా ఆవిష్కరణ

**నల్లగొండ,జులై 1 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పిఎస్) 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం




నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తింపు పొందేలా చేయడంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఎన్నో సంవత్సరాలుగా నిరంతర పోరాటం చేసిందని తెలిపారు. తండాల అభివృద్ధి, స్వయం పాలన, స్థానిక ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా అందేలా చేయాలనే లక్ష్యంతో సాగిన ఉద్యమ ఫలితంగానే అనేక తండాలు గ్రామ పంచాయతీలుగా ఏర్పడ్డాయని పేర్కొన్నారు. తండాల ప్రజల హక్కుల సాధన కోసం ఎల్ హెచ్ పిఎస్ ఎల్లప్పుడూ ముందుంటుందని, విద్య, ఉపాధి, భూమి హక్కులు, మౌలిక వసతుల అభివృద్ధి కోసం భవిష్యత్తులో కూడా ఉద్యమాలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం ముందు పలు డిమాండ్లు ఉంచారు. రాష్ట్రంలోని అన్ని తండాలకు పూర్తి స్థాయి గ్రామ పంచాయతీ హోదా కల్పించాలని, తండాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్, విద్యా మరియు వైద్య సౌకర్యాలను మెరుగుపరచాలని కోరారు. అలాగే అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో గిరిజనులకు ఇచ్చిన చేవెళ్ల డిక్లరేషన్ హామీలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనుల హక్కులను పరిరక్షిస్తూ ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ నాయక్, బీసీ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మార్గం సతీష్ కుమార్, ఎల్ హెచ్ పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు హరి నాయక్, జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉద్యోగ సంఘం అధ్యక్షుడు శ్రీరాములు నాయక్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు దేవి, రాయమాల్, రమేష్ నాయక్, బుజ్జి, భాగ్యమ్మ, విజయ భాయి, సంతోష్ నాయక్, దత్తు నాయక్, వినోద్ నాయక్, వంశీ, గోపి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే వేడుకల్లో వైద్యులకు వాసవి క్లబ్స్ ఘన సన్మానం




**నల్లగొండ,జులై 1( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

డాక్టర్స్ డే సందర్భంగా వైద్య సేవలను గుర్తిస్తూ వాసవి క్లబ్ నల్గొండ డిస్ట్రిక్ట్--104ఏ, వాసవి క్లబ్ స్ఫూర్తి సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రముఖ వైద్యులను మంగళవారం ఘనంగా సన్మానించారు. సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్న వైద్యులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా డాక్టర్ కజ్జం సందీప్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ కొత్తమాసు సోంబాబులను ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ క్యాబినెట్ కార్యదర్శి నూనె కిషోర్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం సేవలందిస్తున్న వైద్యులను సన్మానించడం గర్వకారణమన్నారు. వైద్య వృత్తి




సమాజానికి అత్యంత విలువైన సేవ అని కొనియాడారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, సేవా రంగాల్లో పలు సామాజిక కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ నల్గొండ అధ్యక్షుడు మిట్టపల్లి వాస్తవ్, అదనపు కార్యదర్శి తెలుకుంట్ల వీరయ్య, వాసవి క్లబ్ స్ఫూర్తి అధ్యక్షురాలు మిట్టపల్లి సంతోషితో పాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడింది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట





## గ్రూప్ స్టేజ్ నుంచే నిష్క్రమించిన టీమిండియా

మహిళల టీ20 ప్రపంచకప్‌లో టైటిల్ ఫేవరెట్‌లలో ఒకటిగా బరిలోకి దిగిన భారత జట్టుకు లీగ్ దశలోనే ఘోర పరాభవం ఎదురైంది. లార్డ్స్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన డూ ఆర్ డై మ్యాచులో భారత్ ఓడిపోయి టోర్నీ నుంచి నిష్క్రమించింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 170 పరుగుల భారీ స్కోరు చేసినప్పటికీ.. ఆసీస్ బ్యాటర్ ఎలీస్ పెర్రీ (56) మెరుపులతో కంగారూలు విజయం సాధించారు. దీంతో గ్రూప్-1 నుంచి ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు సెమీఫైనల్‌కు దూసుకెళ్లాయి. భారత్ వేదికగా జరిగిన మహిళల వన్డే ప్రపంచకప్‌లో గెలిచి, తొలిసారి విశ్వకప్ గెలిచిన టీమిండియా మహిళల జట్టుకు టీ20 ప్రపంచకప్‌లో పరాభవం ఎదురైంది. ఇంగ్లాండ్ వేదికగా ప్రస్తుతం జరుగుతున్న టీ20 ప్రపంచకప్‌లో టైటిల్ ఫేవరెట్ జట్లలో ఒకటిగా బరిలోకి దిగిన హర్మన్ ప్రీత్ సారథ్యంలో భారత మహిళల జట్టు .. లీగ్ స్టేజ్ నుంచే నిష్క్రమించింది. ఈ టోర్నీలో సెమీఫైనల్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా చేతిలో పరాజయం పాలై.. నాకౌట్ అవకాశాలను పోగొట్టుకుంది.

### హెడ్‌కోచ్ గౌతమ్

## గంభీర్‌పై ఐస్‌లాండ్ క్రికెట్ సెటైర్లు

ఐర్లాండ్ గడ్డపై టీమిండియాకు చరిత్రలోనే ఊహించని షాక్ తగిలింది. రెండు టీ20ల సిరీస్‌ను పసికూన ఐర్లాండ్ 2-0తో క్లీన్‌స్వీప్ చేసి భారత్‌కు ఘోర పరాజయాన్ని పరిచయం చేసింది. ఈ ఓటమితో భారత క్రికెట్ జట్టు హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్‌పై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే ఐస్‌లాండ్ క్రికెట్ అసోసియేషన్.. గంభీర్‌కు అసాధారణ ప్రతిభ ఉందంటూ, అలాంటి కోచ్ తమకు వద్దంటూ అధికారిక ఖాతాలో వేసిన సంచలన సెటైరికల్ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.టీ20 ఛాంపియన్‌గా ఐర్లాండ్ గడ్డపై అడుగుపెట్టిన భారత్‌కు.. భారీ భంగపాటు ఎదురైంది. పసికూన ఐర్లాండ్‌తో జరిగిన రెండు టీ20 మ్యాచ్‌లలోనూ టీమిండియా పరాజయం పాలైంది. దీంతో చరిత్రలో తొలిసారిగా ఆ జట్టు చేతిలో సిరీస్ ఓడిపోయింది. అంతేకాకుండా మూడేళ్ల తర్వాత ఓ ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో ఓటమి నమోదు చేసింది. దీంతో టీమిండియాపై నెట్టింట దారుణంగా ట్రోల్స్ వస్తున్నాయి. హెడ్‌కోచ్‌గా గౌతమ్ గంభీర్ నియమితుడయ్యాక టీమిండియా.. టెస్టుల్లో ఆశించిన మేర రాణించట్లేదు. దీంతో అతడిపై ట్రోల్స్ వస్తుంటాయి. అయితే వన్డేలు, టీ20ల్లో మాత్రం సత్తాచాటుతోంది. కానీ తాజాగా ఐర్లాండ్ చేతిలో ఓటమి తర్వాత.. గంభీర్ మరోసారి ట్రోలర్స్‌కు టార్గెట్ అయ్యాడు. కానీ ఇప్పుడు ఈ జాబితాలో ఐస్‌లాండ్ క్రికెట్ కూడా చేరిపోయింది. ఇప్పటి వరకు ఐసీసీ సభ్యదేశం కూడా కాని ఐస్‌లాండ్ క్రికెట్ అసోషియేషన్ కూడా తన సోషల్ మీడియాలో గంభీర్‌ను ట్రోల్ చేసింది. "మేం (ఐస్‌లాండ్ క్రికెట్) గౌతమ్ గంభీర్‌ను మా కోచింగ్ స్టాఫ్‌గా తీసుకోవాలని అనుకోవడం లేదు. ఒకరకంగా మారు ఇలా చేయడం ఇష్టం లేదు కూడా. గంభీర్‌లో అద్భుతమైన ప్రతిభ ఉంది. కానీ భారత ఆటగాళ్లను తీసుకొచ్చి.. ఐర్లాండ్‌లో ఇలాంటి ఫలితాలను అందించాలంటే అసాధారణమైన ప్రతిభ కావాలి. అది గౌతమ్ గంభీర్ వద్ద పుష్కలంగా ఉందనిపిస్తోంది" అని ఐస్‌లాండ్ క్రికెట్ తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. మరోవైపు పసికూన ఐర్లాండ్ చేతిలో రెండు టీ20ల సిరీస్‌ను టీమిండియా కోల్పోవడం పట్ల మాజీల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. చిన్న జట్టు అనే ఉదాసీనతే భారత జట్టు ఓటమికి కారణమనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఐర్లాండ్‌ను లైట్ తీసుకోవడం వల్లే.. చరిత్రలోనే అతి భయంకరమైన ఓటమి ఎదురైందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా బ్యాటర్ల షాట్ల ఎంపిక దారుణంగా ఉందని విమర్శలు సైతం వస్తున్నాయి. టాప్ ఆర్డర్ వైఫల్యం కూడా టీమిండియా కొంపముంచింది.



## ఇంగ్లాండ్ సిరీస్‌లో వైభవ్‌ను ఆడించాలి

### అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే

ఐర్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో భారత టాప్ ఆర్డర్ ఘోరంగా వైఫల్యం చెంది, చరిత్రలోనే తొలిసారి సిరీస్ ఓడిపోవడంతో 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని ఆడించకపోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దీనిపై అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే స్పందించాడు. వైభవ్ అంతర్జాతీయ క్రికెట్‌కు వంద శాతం సిద్ధంగా ఉన్నాడని, అయితే సంజూ శాంసన్ వంటి సీనియర్లకు తగినంత సమయం ఇవ్వడం కోసమే అతడిని వెయిటింగ్‌లో ఉంచామని స్పష్టం చేశాడు. ఐపీఎల్ 2026తో పాటు ఇటీవల జరిగిన ట్రై సిరీస్‌లోనూ అదరగొట్టిన 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీని ఐర్లాండ్‌తో టీ20 సిరీస్‌లో ఆడించకపోవడంపై టీమిండియా మేనేజ్‌మెంట్‌పై ప్రశ్నల వర్షం కురుస్తోంది. బ్యాటర్ల దారుణ ప్రదర్శనతో చరిత్రలోనే తొలిసారిగా ఐర్లాండ్ చేతిలో భారత్ ఓడిపోవడంతో విమర్శలు తీవ్రత మరింత ఎక్కువైంది. సూపర్ ఫామ్‌లో ఉన్న వైభవ్‌ను ఆడించకపోవడంపై మాజీలు సైతం గుర్రుగా ఉన్నారు. ఇదే విషయంపై టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే మాట్లాడాడు. దీనిపై వివరణ ఇచ్చాడు. "వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఈ విషయంలో ఎలాంటి సందేహం అవసరం లేదు. అదే సమయంలో సంజూ శాంసన్ వంటి టీ20 ప్రపంచకప్ 2026 హీరో కూడా జట్టుతోపాటు ఉన్నాడు. ఐపీఎల్‌లో వీరిద్దరూ మెరుగైన ప్రదర్శన చేశారు. ఆటగాళ్లకు భరోసా ఇవ్వడంతోపాటు.. తమను తాము నిరూపించుకునేందుకు జట్టులో వారికి తగినంత సమయం కల్పిస్తామనే సందేశాన్ని అందించడం చాలా ముఖ్యం. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మేం ముందుకు సాగుతాం" అని ర్యాన్ టెన్ డస్కాటే వివరించాడు. ఇదే సమయంలో వైభవ్.. ఎప్పుడు డెబ్యూ చేస్తాడనే విషయంపై కూడా మాట్లాడాడు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సినిమా

CINEMA



## మెగా ఫోన్ పట్టిన రామ్ పోతినేని

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన సినీ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రారంభించారు. ప్రస్తుతం రాపో23' పేరుతో తెరకెక్కుతున్న ఈ చిత్రం రామ్ కెరీర్‌లోనే అత్యధిక బ్జడెట్‌తో రూపొందుతున్న సినిమాగా నిలవనుంది. ఈ సినిమాతో రామ్ కేవలం హీరోగానే కాకుండా దర్శకుడిగా కూడా కొత్త ప్రయాణాన్ని మొదలుపెట్టడం విశేషం. ఇప్పటివరకు నటుడిగా తనదైన గుర్తింపు తెచ్చుకున్న రామ్, ఈసారి మెగా ఫోన్ పట్టి దర్శకుడిగా కూడా తన ప్రతిభను నిరూపించుకునేందుకు సిద్ధమయ్యారు. అంతేకాకుండా ఈ చిత్రానికి సంబంధించిన ఒరిజినల్ స్టోరీని కూడా స్వయంగా రామ్ రాసినట్లు చిత్ర బృందం ప్రకటించింది. సోమవారం హైదరాబాద్‌లో సంప్రదాయబద్ధంగా 'రాపో23' పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సినీ ప్రముఖులు, కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

## వైజాగ్ వేదికగా లెనిన్ ట్రైలర్ విడుదల

అక్కినేని అఖిల్ అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మాస్ కంబ్యాక్ మూవీ 'లెనిన్' ఇప్పుడు ప్రమోషన్స్‌లో వేగం పెంచింది. దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న ఈ మాస్ యాక్షన్ డ్రామాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొనగా, తాజాగా ట్రైలర్ లాంచ్‌కు సంబంధించిన అప్‌డేట్ సినిమాపై మరింత హైప్‌ను పెంచుతోంది. చిత్ర బృందం 'లెనిన్' థియేట్రికల్ ట్రైలర్‌ను జూన్ 30న విశాఖపట్నంలో గ్రాండ్‌గా విడుదల చేయాలని నిర్ణయించింది. సాయంత్రం 4 గంటలకు నగరంలోని ప్రముఖ శరత్ థియేటర్‌లో ఈ ఈవెంట్ జరగనుంది. ట్రైలర్ లాంచ్ కోసం ఇప్పటికే భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. అఖిల్ అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈ సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పోస్టర్‌లో అఖిల్ పూర్తిస్థాయి రస్టిక్ లుక్‌లో సైకిల్ తొక్కుతూ కనిపించడం అభిమానులను ఆకట్టుకుంటోంది. 'ఏజెంట్' తర్వాత అఖిల్ నుంచి వస్తున్న ఈ సినిమా ఆయన కెరీర్‌కు కీలకంగా మారనుంది. చాలా కాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న అఖిల్, ఈసారి పూర్తిస్థాయి మాస్ యాక్షన్ కథను ఎంచుకోవడం విశేషం. ఈ చిత్రంలో అఖిల్ సరసన యువ నటి భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. వీరిద్దరి కెమిస్ట్రీ కూడా సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, మనం ఎంటర్‌ప్రైజెస్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంగీత దర్శకుడు ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలపై మంచి అంచనాలు నెలకొన్నాయి. జూలై 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న 'లెనిన్' చిత్రం అఖిల్ కెరీర్‌లో అత్యంత కీలకమైన సినిమాగా భావిస్తున్నారు.

## రెండు సినిమాలే అయినా ఎన్నో యుద్ధాలు చేశాం

### రాహుల్ సాంకృత్యాయన్‌కు విజయ్ బర్త్‌డే విషెస్

విజయ్ దేవరకొండ హీరోగా రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'రణబాలి'. నేడు రాహుల్ పుట్టినరోజు సందర్భంగా విజయ్ ఆయనకు విషెస్ చెప్పారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'టాక్సీవాలా'ను గుర్తుచేసుకున్నారు. టాక్సీవాలా' వచ్చి తొమ్మిదేళ్లు దాటింది. ఈ తొమ్మిదేళ్లలో మనమిద్దరం ఎన్నో విషయాల్లో ఎదిగాం. అర్థవంతమైన కథలు రాయాలి.. ప్రేక్షకులను అలరించాలనే నీ పట్టుదలలో.. నీ పాత్రకు ప్రాణం పోయాలనే నా తపనలో ఎలాంటి మార్పూ రాలేదు. మనం కలిసి చేసింది కేవలం రెండు సినిమాలే.. అయినా వాటి కోసం ఎన్నో యుద్ధాలు చేశాం.

ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాం. అన్ని అడ్డంకుల మధ్య విడుదలైన మన మొదటి సినిమా. ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. ఇప్పుడు రెండో చిత్రానికి కూడా నేను నీకు తోడుగా ఉన్నాను. మనం మళ్లీ ఆ ప్రేక్షకాదరణను పునరావృతం చేద్దాం. విజయాన్ని అందుకుందాం అని విజయ్ దేవరకొండ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. రాహుల్ సినిమాలో భాగమవడం తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నట్లు విజయ్ తెలిపారు. ఆయన పనితనాన్ని ప్రపంచం చూడబోతున్నందుకు ఎంతో ఉత్సాహంగా ఉందని పేర్కొన్నారు. విజయ్ దేవరకొండకు జోడీగా రష్మిక నటిస్తోన్న ఈ సినిమా సెప్టెంబర్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. 1854 నుంచి 1878 మధ్యకాలంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా 'రణబాలి' చిత్రం రూపొందుతోంది.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434